# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

## వార్త

గురువారం 20 ఫిబ్రవరి 2025




## క్రీడలతో క్రమశిక్షణ పెంపొందించుకోవాలి

**వేంపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

విద్యార్థులు క్రీడలతో తమ క్రమశిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా అన్నారు. బుధవారం ట్రిపుల్ ఐటీ స్పోర్ట్స్ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలు సలహాలు సూచనలు చేశారు. క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని, చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని సూచనలు చేశారు. ప్రతిభతో తమ గుర్తింపు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, డిఎస్ డబ్ల్యూ కోఆర్డినేటర్ వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్లు పివి రమణారెడ్డి, బాలయ్య, షంషాద్ తదితరులు పాల్గొన్నారు.



## 10 టిప్పర్లు, 4హిటాచీలు స్వాధీనం

**దువ్వూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామ పొలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా సుద్దమట్టి రవాణా చేస్తున్న 10టిప్పర్లను, 4హిటాచీలను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ అక్బర్ బాషా తెలిపారు. ఇటీవల ఎక్కువగా సుద్దమట్టి రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామన్నారు. స్వాధీనం చేసుకున్న టిప్పర్లను, హిటాచీలను మైనింగ్ శాఖకు అప్పగించామన్నారు. అలాగే సుద్దమట్టి తోలే ప్రాంతాన్ని జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ పరిశీలించారు.



# ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలపై కలెక్టర్ ఉక్కుపాదం

- వత్తలూరు రోడ్డులో అక్రమ కట్టడాల కూల్చివేతకు శ్రీకారం
- స్వయంగా పర్యవేక్షించిన సబ్ కలెక్టర్, అడిషనల్ ఎస్పీ
- క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశాలు? ఇద్దరు అరెస్ట్


కలెక్టర్ గారు... ప్రధాన రహదారి ప్రక్కనే ప్రభుత్వ భూమి కబ్జా


ప్రభుత్వ భూమినా...అమ్మేయ్

ఈనెల 17న, 19న వార్త దినపత్రికలో వెలువడిన కథనాలు


రాజంపేటలో అక్రమ కట్టడాలను కూల్చుతున్న జేసిబిలు


అక్రమ కట్టడాల కూల్చివేతను పర్యవేక్షిస్తున్న సబ్ కలెక్టర్ నైదియా దేవి

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

రాజంపేట పట్టణానికి సమీపంలోని వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ భూమి ఆక్రమించి కట్టడాలు నిర్మించిన అక్రమార్కులపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి కొరడా ఝులిపించారు. అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. 'వార్త' దినపత్రికలో ఈనెల 14న కలెక్టర్ గారు ప్రధాన రహదారి ప్రక్కనే ప్రభుత్వ భూమి కబ్జా, అలాగే బుధవారం ప్రభుత్వ భూమేనా...అమ్మేయ్ శీర్షికన 'వార్త'దినపత్రికలో కథనాలు వెలువడటంతో కలెక్టర్ సీరియస్‌గా పరిగణించారు. ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలపై విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి స్పందించారు. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని రాజంపేట తహసీల్దార్ పీర్ మున్నీని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో

**వార్త ప్రభావం**

రాజంపేట అడిషనల్ ఎస్పీ రామ్‌నాథ్ మనోజ్ హెగ్డే కూల్చివేత సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మన్నూరు సీఐ ఆలీని ఆదేశించారు. బుధవారం సాయంత్రం రెండు జేసీబీలతో తహసీల్దార్ పీర్ మున్నీ, రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఆక్రమణలు తొలగిస్తుండగా గొంటు మణి, సుబ్బరాయుడులు రెవెన్యూ అధికారులను అడ్డుకున్నారు. వెంటనే మన్నూరు సీఐ ఆలీ అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాత్రి 7గంటల వరకు సబ్ కలెక్టర్, తహసీల్దార్‌లు వత్తలూరు రోడ్డులోని కుమ్మివారిపల్లె క్రాస్ రోడ్డులో ఉన్న ఆక్రమణలను, ఒక షాపింగ్ కాంప్లెక్స్‌ను కూల్చివేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా కట్టడం వల్లే కూల్చివేతలు జరుగుతున్నాయని తెలుసుకున్న ఎన్టీఆర్‌కాలనీ, కూచివారిపల్లె, కుమ్మివారి పల్లె గ్రామాలకు చెందిన వారు అక్కడికి చేరుకున్నారు. కూల్చివేత దగ్గరకు పోలీసులు రానివ్వ లేదు. కాగా కుమ్మివారి పల్లె క్రాస్ రోడ్డు నుంచి ఎన్టీఆర్ కాలనీ వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వరకు పలు ఆక్రమణలు జరిగాయి. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు అమ్ముకున్నారు. 'వార్త' దినపత్రికలో వెలువడిన కథనాలపై కలెక్టర్ ఆదేశాలతో షాపింగ్ కాంప్లెక్స్ ప్రహరి గోడ తొలగించేందుకు 3గంటలు పట్టింది. రాత్రి పొద్దుపోవడంతో కూల్చివేత ప్రకియ తాత్కాలికంగా నిలిపివేశారు. షాపింగ్ కాంప్లెక్స్ ప్రక్కనే ఉన్న ఆక్రమణలు కూడ తొలగిస్తారని తెలుస్తోంది. కాగా కూచివారి పల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1584లో సమారు 4,5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ కాలనీ ప్రక్కనే ఈ స్థలం ఉంది. ఇదిలా ఉండగా షాపింగ్ కాంప్లెక్స్‌ను తొలగించే ముందు ఆర్ఐ శేశంరాజు, సీనియర్ అసిస్టెంట్ కూమార స్వామి, వీఆర్వో వెంకటేశ్వర్లు, సర్వేయర్ భవాణి విచారించారు. ఆక్రమణలు ఉన్నాయని నిర్ధారించారు. కలెక్టర్‌కు కూడ నివేదిక వెళ్లినట్లు తెలస్తోంది. ఆక్రమణలను కూల్చివేత సంధర్భంగా అడ్డుకున్న గొంటు మణి, సుబ్బరాయుడులపై ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించి నందుకు కేసు నమోదు చేసినట్లు మన్నూరు సీఐ ఆలీ 'వార్త' కు తెలిపారు. కూచివారిపల్లె వీఆర్వో వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తామని పేర్కొన్నారు. విచారణలో వెల్లడైన వాస్తవాలను బట్టి చర్యలు చేపట్టాలని సీఐ పేర్కొన్నారు. ఇటివలే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్నమాచార్య యూనివర్సిటి ప్రాంగణంలో చెరువు తట్టులో ఆక్రమణలు తొలగించేందుకు కొరడా ఝులిపించిన కలెక్టర్ తాజాగా ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరిగిన ప్రభుత్వ భూమిని అమ్మినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. నేడు రాజంపేట రెవెన్యూ అధికారులు ఇంకా ఎన్ని అక్రమణలు తొలగిస్తారో వేచి చూడాల్సిందే.

# తాళ్లపాక అంటే మొదటి నుండి చిన్నచూపే..!

- అన్నమయ్య పేరుంటే అన్యాయమే..!
- కూటమి ప్రభుత్వమొచ్చినా అలుసే..
- వ్యక్తిగత ప్రతిష్టలో అధికారపార్టీ నేతలు బిజీ

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**



అన్నీ ఉండి అల్లుడి నోట్లో శని అన్న చందంగా రాజంపేట పరిస్థితి తయారైంది. శ్రీ వెంకటేశ్వరుని ప్రియభక్తుడు అన్నమయ్య ప్రపంచవ్యాపితంగా ప్రత్యేక గుర్తింపొంది ఉండగా.. అన్నమయ్య జన్మస్థలానికి చెందిన రాజంపేట ప్రాంతంలో అన్నమయ్య పేరుంటే అన్నింటా అన్యాయమే జరుగుతూ వస్తోంది. 8 నెలల ముందు కూటమి ప్రభుత్వమొచ్చినా అలుసుగానే ఉంది. తప్పితే ఎలాంటి మార్పు కానరావడం లేదు. ఇక్కడి అధికారపార్టీ నేతలు వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునే దిశలో బిజీగా గడుపుతూ అభివృద్ధిని పూర్తిగా మరచిపోయారని చెప్పవచ్చు. శ్రీ వెంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనార్చన చేసిన శ్రీమాన్ అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక అంటే మొదటి నుండి తిరుమల తిరుపతి దేవస్థానంకు చిన్నచూపే.. ఇక అన్నమయ్య పేరున్న అన్నింటికి అన్యాయమే జరుగుతూ వస్తుంది. 2005 ప్రాంతంలో మొట్టమొదటిసారిగా దివంగత నేత వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మెన్‌గా భూమన్ కరుణాకర్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించేవరకు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకలో తూతూ మంత్రంగానే అన్నమాచార్యుని జయంతి, వర్ధంతి ఉత్సవాలతో పాటు, తిరుమల తిరుపతి దేవస్థానం తాళ్లపాకలో అన్నమాచార్యునిచే ఆరాధించబడిన 11వ శతాబ్దం నాటి శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్దేశ్వరస్వామి, శ్రీ సుదర్శన చక్రం ఆలయాల బ్రహ్మోత్సవాలు నామమాత్రంగానే జరిగేవి. భూమన్ కరుణాకర్‌రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మెన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ప్రపంచం మొత్తం చూపు నిలిపేలా అంగరంగ వైభవంగా తాళ్లపాకలో అన్నమయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలు జరపడంతో పాటు, తిరుమలలో జరిగే శ్రీవారి సేవలు తాళ్లపాకలో జరపడంతో పాటు తాళ్లపాక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపారు. అందువల్లే కడప-రాజంపేట హైవేలో తాళ్లపాక క్రాస్ వద్ద అన్నమయ్య 108 అడుగుల విగ్రహంతో పాటు, 7 ఎకరాల విస్తీర్ణంలో అన్నమయ్య థీమ్ పార్కు నిర్మాణం జరిగింది. అయితే అప్పట్లో టిటిడి ఇచ్చిన బాలాజీ ఆలయ నిర్మాణం ఇప్పటికి పూర్తయ్యింది. అన్నమయ్య రచనలతో కూడిన భాండాగారం, తాళ్లపాక క్రాస్ వద్ద ఆర్చిల నిర్మాణం, తాళ్లపాకకు వెళ్లే రహదారి విస్తరణ పనులు, తాళ్లపాకలో సంగీత నృత్య కళాశాల ఏర్పాటుతో పాటు తాళ్లపాకను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న అనేక హామీలు భూమన్ కరుణాకర్‌రెడ్డి హయాం తరువాత పట్టించుకునే నాధుడే కరవయ్యారు. ప్రస్తుతం అన్నమయ్య పేరుంటే ఆన్యాయమే జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. అన్నమయ్య పేరుతో చెయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య జలాశయం వరదల్లో కొట్టుకుపోయింది. ఇప్పుడు దాని పునర్నిర్మాణం పట్టించుకునే వారే లేరు. ప్రస్తుతం ఈ జలాశయం ఎప్పటికి పునరుద్ధరణ జరుగుతుందో అంతుపట్టదు. బడ్జెట్‌లో కేటాయింపుల్లో అన్నమయ్య జలాశయానికి అన్యాయమే జరిగింది. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద 7 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన అన్నమయ్య థీమ్‌పార్కు ప్రస్తుతం ఆలనాపాలనా లేకుండా పిచ్చిమొక్కలతో నిండిపోతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. కనీసం తిరుమలకు అన్నమయ్య నడిచి వెళ్ళిన మార్గం కాలిబాటను అభివృద్ధి చేయమని దశాబ్దాలుగా ప్రభుత్వం మొదలు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులకు, ఉన్నతాధికారులకు చేస్తున్న విజ్ఞప్తులపై ఒక దశలో కదలిక వచ్చినా కార్యాచరణలోకి అడుగులు పడలేదు. రానున్న రోజుల్లోనైనా తిరిగి అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకకు వైభవం చేకూరుతుందో లేదో వేచి చూడాలి. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రమంతా పార్లమెంటు కేంద్రాలను జిల్లా కేంద్రాలు చేస్తే రాజంపేట పార్లమెంటు కేంద్రంతో పాటు బ్రిటీష్ కాలం నుండి సబ్‌కలెక్టరేట్ కార్యాలయంతో పాటు, ముంబాయి-చెన్నై రైల్వే మార్గంతో పాటు, చెన్నై-హైదరాబాద్ హైవే కలిగి జిల్లా కేంద్రం విషయంలో చిన్నచూపుకు గురైంది. ఎన్నికలకు ముందు కూటమి నేతలు ముఖ్యంగా చంద్రబాబుతో పాటు పవన్‌కళ్యాణ్‌లు జిల్లా కేంద్రం విషయంలో హామీలు కురిపించినా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇతర ప్రాంతాలకు సంబంధించి జిల్లా కేంద్రాల విషయంలో కూటమి ప్రభుత్వం నుండి హామీలు లభిస్తున్నా అన్నమయ్య జన్మస్థలమైన రాజంపేట విషయంలో దాని ఊసే లేదు. అన్నమయ్య రాజంపేటకు చెందిన వారై ఉండి జిల్లా కేంద్రానికి అన్నమయ్య అని పేరు పెట్టి కూడా రాజంపేట జిల్లా కేంద్రం కాలేకపోయింది. అలాగే ప్రతి పార్లమెంటు కేంద్రానికి మెడికల్ కళాశాలలు రాష్ట్రమంతా మంజూరైతే రాజంపేటకు మంజూరైన మెడికల్ కళాశాల మదనపల్లికి తరలిపోతే ఇక్కడి ప్రజాప్రతినిధులు వైసిపి ప్రభుత్వంలో అప్పుడు నోరు మెదపలేదు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు నోరు మెదపని పరిస్థితులు. పండ్ల తోటలకు ప్రసిద్ధి చెంది దేశంలోని ముఖ్యనగరాలకన్నింటికి పండ్లను రవాణా చేస్తున్నప్పటికి ఇక్కడి పండ్ల తోటల రైతాంగం ఎదుర్కొంటున్న గిట్టుబాటు ధరలు లేకపోవడం. సరైన మార్కెటింగ్ వసతులు లేకపోవడం, పండ్లను గిట్టుబాటు ధరలు వచ్చేవరకు నిల్వ ఉంచుకునేందుకు వీలుగా శీతల గిడ్డంగులకై దశాబ్దాలుగా చేస్తున్న విజ్ఞప్తులు ఏ ప్రజాప్రతినిధికి వినిపించని దుస్థితి. చివరికి రాజంపేట రైల్వే కేంద్రంలో 4 దశాబ్దాలు పైబడి ముంబాయి-కన్యాకుమారిల మధ్య నడిచే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌కు స్టాపింగ్ తీసేసి భారతీయ జనతా పార్టీ స్థానిక బిజెపి నేతల పుణ్యమా అని ఎట్టకేలకు తిరిగి స్టాపింగ్ వసతి ఏర్పడింది. తాజాగా సంపర్క్-క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్ పుణ్యమా అని స్టాపింగ్‌కు అనుమతి లభించి ఉంది. ఈ రైల్వేకేంద్రం మీదుగా వెళ్ళే మరిన్ని రైళ్లకు స్టాపింగ్ వసతి కల్పించమని దశాబ్దాలుగా చేస్తున్న విజ్ఞప్తులు చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉంది. దశాబ్దాలుగా స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఉన్నతశ్రేణి రైల్వే అధికారుల వరకు మొర పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో ఇక ఎవ్వరికి మొరపెట్టుకోవాలో అర్థం కాక రాజంపేట ప్రజలు తలలు పట్టుకుంటూ తమ ఖర్మ ఇంతే అని సరిపెట్టుకుంటున్నారు.

### పొలతల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు

# అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్



**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

పొలతల పుణ్యక్షేత్రానికి బుధవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌లు పర్యటించి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలతల క్షేత్రానికి శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సౌకర్యాలు కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు, వృద్దులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రయాణాలలో కూడా ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. పొలతల మల్లేశ్వరస్వామి, బండెన్న, అక్కదేవతల విగ్రహాలు తదితర ప్రాంతాల్లో పరిశీలించి ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా పొరపాట్లు జరిగితే చర్యలు దప్పవని హెచ్చరించారు. రోడ్లు మరమ్మతులు త్వరగా చేపట్టాలన్నారు. జిల్లా నుంచి వచ్చే భక్తులకు ఆర్టీసీ డిపో వారు మంచి కండీషన్ ఉన్న బస్సులు నడపాలని తెలిపారు. మార్గమధ్యలో ఎలాంటి అవాంతరాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. పొలతల మల్లేశ్వర స్వామి ఆలయంలో జిలల్లా కలెక్టర్, ఎస్పీలకు వేదపండితులు శాలువాతో సత్కరించి పూజలు నిర్వహించి స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విగ్నేశ్వర్‌నాయుడు, ఆర్డీవో జాన్ ఇర్విన్, విగ్నేశ్వర్‌నాయుడు, దేవాదాయశాఖ కమిషనర్, ఆలయ ఈవో కృష్ణానాయక్, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మో భారం మోయలేం..!

**పీలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

భూముల రిజిస్ట్రేషన్కు వచ్చే వారు తయారు చేసుకునే దస్తా వేజులకు ఆన్ లైన్ లో స్టాంప్లు జారీ చేసేలా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ నూతనంగా తెచ్చిన నిబంధన స్టాంపు వెండర్లపైఅదనపు భారం మోపుతోంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో వెండర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించి స్టాంపులు జారీ చేయటంతో పాటు ఆన్లైన్లో వెండర్లే స్వయంగా కొనుగోలు దారుల వివరాలు నమోదు స్టాంపులు విక్రయించే విధా నాన్ని ఇటీవల అమలులోకి తీసుకువచ్చారు. దీని వల్ల తమః ఉపాధికి గండం తప్పదని వెండర్లు చాపోతున్నారు.

**వివరాలు తెలియడం లేదనే..** ఇప్పటి వరకు స్టాంప్ వెండర్లు కొనుగోలుదారులు కోరిన, తమకు కావాల్సిన స్టాంపుల మేరకు దరఖాస్తు రాసి చలానా చెల్లించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి స్టాంపులు పొందే వారు. అలా పొందిన స్టాంపులను కొనుగోలు దార్ల పేర్లతో రిజిస్టర్లలో నమోదు చేసి విక్రయించేవారు. ఆ రిజిస్టర్లను సబజిస్ట్రార్ కార్యాల యంలో వారానికోసారి తనిఖీ చేయించేవారు. అయితే స్టాంపుల కోసం వచ్చిన దరఖాస్తులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భద్రపరచటం కష్టంగా మారుతోందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కొత్త నిబంధనతో నష్టమంటున్న విక్రయదారులు వర్ణనాతీతమే. దరఖాస్తు పోతే ఆ స్టాంప్ ఎవరు కొనుగోలు చేశారన్న వివరాలు లభించనందున ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు ఆన్‌లైన్లో వెండర్లే స్టాంపులు జారీ చేసే విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మాన్యువల్‌గా, వెండర్లు ఆన్లైన్లో స్టాంపులు జారీ చేస్తు న్నారు. భవిష్యత్తులో కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే వెండర్లు విక్రయించే పరి స్థితి రానుందని స్టాంప్స్‌ండ్ రిజిస్ట్రేషన్ శాఖ వర్గాలు అంటున్నాయి. నూతన విధానం ప్రకారం స్టాంపులు విక్రయించాలంటే స్టాంప్ వెండర్ తప్పక ఒక కంప్యూటర్ కల్గి ఉండాలి. ప్రస్తుతం లైసెన్సు ఉన్న వెండర్లలో 70 శాతం మందికి కంప్యూటర్లు లేవు. ఉన్న కొద్ది మంది కూడా ముందుగా ఐజీఆర్ఎస్ సైట్లో స్టాంప్వెండర్ లాగిన్ అవ్వాలి. తదుపరి స్టాంప్ ఎవరికి అవసరమో వాళ్ల ఆధార్ నంబరు నమోదు చేయాలి. అలా చేయగానే వాళ్ల పోన్కి ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేసి కావాల్సిన విలువ స్టాంప్ ను వెండరే ముద్రించి, విక్రయించి తగిన రుసుం తీసుకోవాలి. స్టాంపు కొనటానికి వచ్చే వాళ్లలో కొంతమందికి ఫోన్ ఉండదు. వాళ్లకు ఎలా విక్రయించాలనేది అర్థం కాని పరిస్థితి. ఒక్కోసారి సర్వర్ పనిచేయక గంటల తరబడి వేచిఉండాల్సి వస్తుంది. ఇది అటు కొనుగోలుదారుకు, విక్రయదారుడైన స్టాంపెప్వడర్కు కూడా ఇబ్బందికరమే. ఇన్నాళ్లు తాలూకా, రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఏ చెట్టుకిందనో స్టాంపులు విక్రయిస్తూ చాలీచాలని ఆదాయంతో బతుకుతున్నాం. ఇప్పుడు మారిన నిబంధనతో ఒక గది అద్దెకు తీసుకుని కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటుకు అదనపు భారం పడుతుందని స్టాంప్ వెండర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వెండర్ల పారదర్శకత కోసమే..**

స్టాంపుల విక్రయాల్లో పారదర్శకత కోసమే ఆన్లైన్లో వెండర్ల వద్ద కంప్యూటర్ ఉంటే స్టాంపులు జారీ చేయటం చాలా సులువు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. స్టాంపులు ఎవరు కొనుగోలు చేశారన్న సమాచారం ఆన్లైన్ నమోదై ఉంటుంది. దీంతో వివరాలు కావాల్సిన సమయంలో సులభంగా తెలుసుకోవచ్చు. ఆన్ లైన్ విధానంతో పాటు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో వెండర్లు దరఖాస్తులు అందజేసి చలానా చెల్లించి స్టాంపులు కొనుగోలు చేసే విధానం అమలులో ఉంది. కొద్ది మంది స్టాంప్ వెండర్ల వద్ద మాత్రమే కంప్యూ టర్లు లేవు. నూతన విధానానికి అనుగుణంగా వారు మారాలి.

**శివ కుమారి, సబ్ రిజిస్ట్రార్, పీలేరు**

## భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. బుధవారం విజయవాడ నుండి భూముల రిసర్వేపై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు. సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పౌర సేవలు సంతృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రెవెన్యూ శాఖలో ఎక్కడా కూడా పెండింగ్ అంశాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని అన్నారు. భూముల రిసర్వేలో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించి, రికార్డులను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. అధికారులు ఖచ్చితంగా క్షేత్ర స్థాయికి వెళ్లి భూముల రిసర్వేపై అబ్జర్వేషన్ చేయాలని అన్నారు. భూ రికార్డు లను సంతృప్తి కరంగా ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు.ఇందుకు ఆయా తహసీల్దార్, వీఆర్ఓలు భాధ్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరిగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చిత సమాధానము ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామ, పల్లె అభివృద్ధి వెంటే మేము ఉంటాం

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు

**సుండుపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**

ప్రతి గ్రామ,పల్లెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు,తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. బుధవారం తిమ్మసముద్రం కస్పాలో సీ.సీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా రాజంపేట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తిమ్మసముద్రం గ్రామంలో వైసిపి సర్పంచ్ భర్త మాజీ జడ్ పి టి సి (వై యస్ ఆర్ పార్టీ ) హకీమ్ జగన్మోహన్ రాజు ప్రక్కన ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామ ప్రజలు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కళ్ళి రెడ్డప్ప, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,సీనియర్ నాయకులు వేములయ్య,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, సీనియర్ నాయకుల శివరాం నాయుడు,జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి, తెలుగు మహిళ నాయకురాలు కల్పన రాజగోపాల్ నాయుడు, ఓబులేసు, తిమ్మసముద్రం గ్రామ అధ్యక్షులు శివరాం,మాజీ సర్పంచ్ జయరాం నాయుడు, సీనియర్ నాయకులు మోహన్ నాయుడు, ఎల్వి రమణ, ఎస్సీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు చంద్రమోళి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజు గారి వీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం 12,వ వార్షికోత్సవ వేడుకలలో ఎమ్మెల్సీ డీ.సీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ తోపాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు వారికి ఆలయ నిర్వాహకులు పునీపర్తి అనిల్ కుమార్ రాజు కౌన్సిలర్ ఉమా తో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యులు పలువురు నాయకులకు సాధర్వంగా ఆహ్వానం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని రాజు గారి వీధిలో వెలసిన వీరాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టి 12, సంవత్సరాలు పాటు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటూ స్వామివారి అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండడం సంతోషకరమన్నారు, శ్రీ సీతారాముల స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని అందరూ సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు, అనంతరం వేద పండితుల పలువురు నాయకుల పైన స్వామివారి అక్షింతలు చల్లి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందరం రెడ్డి, 34 వ వార్డు కౌన్సిలర్ ఉమా, అనిల్, చెన్న కృష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాది పి,వి, ఎన్ ప్రసాద్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, యర్రంరెడ్డి పెద్ది సుధాకర్, రజనీకాంత్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి.

రాయచోటి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్‌నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి మదనపల్లె డిఎస్పీ శ్రీ. డి.కొండయ్య నాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## పైళ్ళ దగ్ధం కేసు దర్యాప్తు ముమ్మరం

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా

మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఫైళ్ల దగ్ధం కేసు దర్యాప్తు ముమ్మరంగా జరుగుతోందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. బుధవారం మదనపల్లి లో పునరుద్ధరించబడిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో సిసోడియా మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో అగ్ని ప్రమాదం జరిగిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చొరవ తీసుకొని పునరుద్ధరించారన్నారు. గత సంవత్సరం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 2000 దస్త్రాలు దగ్ధ మయ్యాయని, జరిగిన ప్రమాదంపై పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు జరుగుతోందన్నారు. ఈ కేసులో ఇప్పటికే సిబ్బందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు దాదాపు 484 అర్జీలను స్వయంగా తీసుకున్నానని వాటిల్లో దాదాపు 80 శాతం పూర్తయ్యాయని మిగతా అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. డిప్యూటీ తాసిల్దార్ ల కొరత, తాసిల్దార్ ల నియామకంను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా త్వరలోనే నియమించడం జరుగుతుందన్నారు. ప్రమోషన్ల విషయంపై, హైకోర్టులో కేసు జరుగుతోందని త్వరలోనే కేసు పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ మండలాల తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 110 ప్రకారం వేతనాలు చెల్లించాలి

వేంపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



జీవో 110 ప్రకారం వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు టీచింగ్ ఫ్యాకల్టీ గెస్ట్ అసోసియేషన్ తరపున బుధవారం ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తాకు అసోసియేషన్ తరపున వినతిపత్రం ఇచ్చారు. 2018 లో విధులలో చేరిన కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ కి ఆరోజు వేతనము రూ.25వేలు ఇచ్చారని, ఏడు సంవత్సరాలు గడిచినా కూడా నయా పైసా కూడా జీతం పెంచలేదన్నారు. . టిడిపి గవర్నమెంట్‌లో నియమితులైనందున మీకు జీవో నెంబర్ 110 ఇంప్లిమెంట్ చేయమని గత ప్రభుత్వం చెప్పిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాలం అవుతోందని, తమకు జీవో 110 ప్రకారంగా బేసిక్ పేమెంట్ రూ.33వేల తోపాటు, యాన్యువల్ ఇంక్రిమెంట్ రూ.1000తో పాటు జీతం రూ.39వేలు రావాలి అన్నారు. ఇది సాధ్యమైనంత త్వరగా ఫిబ్రవరి నెల శాలరీ గాని ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు డైరెక్టర్ కుమారస్వామి గుప్తా కూడా రిజిస్ట్రార్ కు, వైస్ చాన్సలర్ కు వినతిపత్రం పంపుతామని చెప్పారు.

### ఐక్యమత్యంతో అందరని కలుసుకొని ముందుకు వెళ్లాలి

లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 19, ప్రభాతవార్త



కులాలు మతాలు కాదు మనుష్యలంతా ఒక్కటేనని అందురని కలుసుకొని ముందుకు వెల్లాలని ఆర్డివో శ్రీనివాసులు పేర్కొన్నారు లక్కిరెడ్డిపల్లెలో గత రెండు రోజులుగా మసీదుకు సంబందించిన హిందువులు ముస్లింలకు జరుగుతున్న విషయంలో బుదవారం స్థానిక ఎంపిడివో సభాభవనంలో పీస్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందుదులు, ముస్లింలు తమ తమ వాదలనులు ఆర్డివో వివరించారు. అనంతరం ఆర్డివో మాట్లాడుతూ దేవుడు అందరికి ఒక్కరే ఎవరేవరి మతాలు వారివి భారతదేశంలో హిందు ముస్లీం అనే తేడా లేకుండా అందరం కలిసిమెలసి ఉండాలని ఇరువురికి సర్ది చెప్పారు. దీంతో ఇద్దరు చేయి చేయి కలుపుకొని ఇరువురకి సూచించారు. ఈ కార్యక్రమంలో తాశిల్దార్ రామాంజనేయులు, ఎస్ఐ రవీంద్ర, హిందూ, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## క్లబ్ లలో జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పులివెందుల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



పులివెందుల పట్టణంలోని క్లబ్ లలో జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు. బుధవారం సాయంత్రం అర్బన్ సిఐ నరసింహులు పట్టణంలోని క్లబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలోని క్లబ్, లయోలా డిగ్రీ కళాశాలకు వెళ్ళే దారిలో వున్న క్లబ్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ వున్న సభ్యులతో మాట్లాడుతూ ఎటువంటి జూదాలు క్లబ్‌లో నిర్వహించడానికి అనుమతులు లేవు అని ఎవరైనా అతిక్రమించి జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ సేవలు వినియోగించుకోండి

ముద్దనూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

మండలంలోని ప్రజలు కెనరా బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని బుధవారం నాడు పట్టణంలో బ్యాంక్ మేనేజర్, సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేక సేవలు కెనరా బ్యాంకులో అందుబాటులో ఉన్నాయని, సీనియర్ సిటిజన్స్ కు డిపాజిట్ దారులకు, ఉత్తమమైన వడ్డీరేట్లను బ్యాంక్ అందిస్తుందని మేనేజర్ కె.వి.కృష్ణారెడ్డి తెలిపారు. బ్యాంక్ సేవలపై ఎటువంటి సమాచారం కావాలన్నా బ్యాంకు ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలకు 2688 అభ్యర్థులు హాజరు



ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిసి రుణాలు మంజూరు చేస్తూ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించిన విషయం విధితమే. కాగా ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న 3586 మంది అభ్యర్థులకు గాను 2688 అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరిలో బీసీ ఏ నుండి 733 మంది అభ్యర్థులకు గాను 672 మంది అభ్యర్థులు, బిసి బి నుండి 1426 మందికి 1150 మంది, బిసి డి నుండి 313 మందికి గాను 230 మంది, బిసి ఈ నుండి 711 మందికి గాను 433 మంది, కాపు అభ్యర్థులు 124 మందికి గాను 65 మంది, వైశ్య అభ్యర్థులు 131 మందికి గాను 73 మంది, బ్రాహ్మణ అభ్యర్థులు 7 మందికి గాను ముగ్గురు, కమ్మ అభ్యర్థులు ఇద్దరు అభ్యర్థులకు గాను 0, రెడ్డి కార్పోరేషన్ నుండి 86 మందికి గాను 34, ఈ బిసి నుండి 53 మందికి గాను 28 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వీరి నుండి ప్రభుత్వం అందజేసిన 112 యూనిట్ల మేర అర్హులను ఎంపిక చేయనున్నారు.

## సర్పంచ్ చెక్ పవర్ రద్దు

సుండుపల్లె, పిబ్రవరి 19, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామానికి సంబదించి పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ఎంక్వాయిరీ చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శివశంకరయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు డిఎల్‌పిఒ చిన్నగొల్లపల్లె గ్రామం సచివాలయం నందు విచారణ చేపట్టడం జరిగింది. సాధారణ నిధులు 113100/రూపాయలు,15 వ ఆర్థిక సంఘం నిధులు 263125/రూపాయలు మొత్తం 3 లక్షల 76 వేల 225 రూపాయలు దుర్వినియోగం చేశారని సర్పంచ్ రామా జయచంద్ర మీద వచ్చిన అభియోగాలు నిరూపణ అయినందుకు జిల్ల పంచాయతీ అధికారి యస్ మస్తాన్ వలి చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జరీ చేయడం జరిగింది క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారణ జరిగితే ఇంకా పెద్ద మొత్తంలో నిధులు బయటపడతాయని మేము వేసిన రోడ్లకి బిల్లులు మార్చుకున్నారని రెడ్డిచెర్ల శివశంకరయ్య ఆరోపిస్తున్నారు.

## లబ్ధిదారుల సర్టిఫికెట్లు పరిశీలన



సిద్దవటం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మండలంలోని సిద్దవటం మాధవరం, భాకరాపేట, ఉప్పరపల్లి, జ్యోతి, ఎస్.రాజంపేట తదితర గ్రామాల నుంచి వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందుటకు 310 మంది దరఖాస్తు చేసుకోగా 185 మంది దరఖాస్తుదారులు మాత్రమే హాజరయ్యారని ఎంపీడీవో ఫణిరాజకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం మాట్లాడుతూ మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందుటకు దరఖాస్తుదారులకు సర్టిఫికెట్ల పరిశీలన సందర్భంగా 185 మంది దరఖాస్తుదారులు వచ్చారని భాకరాపేట, సిద్దవటం, ఉప్పరపల్లె, మాధవరం గ్రామాల బ్యాంకు సిబ్బంది పాల్గొని పరిశీలించామని నివేదిక తెలియజేస్తామన్నారు.

## రక్షిత మంచినీటి బోరుకు కొత్త మోటారు ఏర్పాటు

కలికిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో ఇటీవల మంచినీటి సమస్య పరిష్కారం కోసం గ్రామంలో రక్షిత మంచినీటి బోరు వేయడం జరిగింది. ఆ బోరులో పుష్కలంగా నీరు పడడం జరిగింది. బుధవారం కొత్తగా వేసిన మంచినీటి బోరుకు ప్రభుత్వ నిధులతో కొత్త మోటారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శైలేంద్ర, ఏఈ వేణుగోపాల్‌రెడ్డిలు కొత్త మోటారు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ శైలేంద్ర మాట్లాడుతూ మండలాలలోని గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా పీలేరు ఎమ్మెల్యే ఆదేశాలతో ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 437 మంది ఇంటర్వ్యూలకు హాజరు

కలికిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూల సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం లబ్ధిదారులతో కిటకిటలాడింది. కలికిరి మండలంలోని బీసీ కార్పొరేషన్ రుణాలకు ప్రభుత్వం 45 యూనిట్లు మంజూరు చేయడం జరిగింది. వాటికి 540 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం ఇంటర్వ్యూల సందర్భంగా 437 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ బ్యాంకు మేనేజర్ సిద్దయ్య, శేఖర్, బరోడా, స్టేట్ బ్యాంక్ మేనేజర్లు, ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటీవ్ అధికారి సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉపాధి, ఇంటర్వ్యూలు

రైల్వే కోడూరు ఫిబ్రవరి 19 ప్రభాత వార్త

రైల్వేకోడూరు మండలంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కొరకు ఇటీవల బీసీ ఓసి మైనార్టీ తదితర ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్ నాగార్జున ప్రత్యేకంగా నిరుద్యోగుల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. కాపులు, పలు రకాల ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకొని నిరుద్యోగులకు ఉపాధి ముఖ్యమని నిర్వహించినట్లు నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరుకి చెందిన పలువురు నిరుద్యోగులు ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్వ్యూలు

చాపాడు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త.

స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం బీసీ కార్పొరేషన్ రాయితీ రుణాల ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలోని 22 గ్రామపంచాయతీలలో సుమారు 393 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో ఏ వీర కిషోర్ తెలిపారు. వీరిలో 311 మంది హాజరైనట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూల యందు ఈ ఓ పి ఆర్ డి రాధాకృష్ణ వేణి, పరిపాలనాధికారి రామానుజన్, సీనియర్ సహాయకులు విష్ణు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చాపాడు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు చిన్న గురువలూరు ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు హాజరైన అభ్యర్థులు

మైదుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయం నందు బుధవారం అన్ని బ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. హాజరైన అభ్యర్థుల దరఖాస్తులను బ్యాంకుల వారీగా నంద్యాలం పేట ఏపీజీబీ 96, మైదుకూరు ఏపీజిపి 07, స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ మైదుకూరు 63, స్టేట్ బ్యాంక్ వైయస్సార్ నగర్ 21, వనిపెంట స్టేట్ బ్యాంక్ 158, యూనియన్ బ్యాంక్ 37, మొత్తం దరఖాస్తులు 667 హాజరైన అభ్యర్థులు 382 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె.వి.శ్రీధర్ నాయుడు పర్యవేక్షించారు. బి.సి.కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న మహిళలు, పురుషులు తమ ఆధార్ గుర్తింపు పత్రాలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో బ్యాంకు అధికారుల ముందు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ నాగేంద్ర బాబు, కార్యాలయపు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు వెల్ఫేర్ సహాయకులు పోలీసులు హాజరైనారు.

## సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



వేంపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామంజనేయులు, ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ, కోశాధికారి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు దస్తగిరి కోరారు. గురువారం వేంపల్లి లోని నాలుగు రోడ్ల కూడలిలో ఈనెల 24న కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. 6 నెలలు గడుస్తున్నప్పటికీ చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. ఏపి భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పునరుద్ధరించాలని, మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీగా జనం తరలి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రవి, సిద్దయ్య, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం.. వీర శివాజీ మహారాజ్

వేంపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :



నేటి యువత వీర శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత దాసరి రవిశంకర్ తెలిపారు. బుధవారం రవిశంకర్ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో శివాజీ జయంతి వేడుకలు ఆయన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీని ఆయన తల్లి వీరునిగా ఎలా మార్చిందో అందరూ తెలుసుకోవాలని వివరించారు. శివాజీ స్ఫూర్తిని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు లక్ష్మణా రెడ్డి, సాంబశివారెడ్డి, చెన్న క్రిష్ణారెడ్డి, రామాంజులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వం అలవరచుకోవాలి

వేంపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :

విద్యార్థులు పోటీతత్వం అలవరచుకుని పరీక్షలకు సిద్ధం అవ్వాలని వేంపల్లిలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం, జూనియర్ కాలేజి కరస్పాండెంట్ నారాయణ రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎన్.పి. కుంట లోని కస్తూరిబా పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులు కు పరీక్షలకు అవసరమైన మెటీరియల్ లో భాగంగా ప్యాడ్ లను ఆయన విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. పదో తరగతి పరీక్షలు అంటే భయం వీడాలని, ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు పొందాలని చెప్పారు. ఈ కొన్ని రోజులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిహాన, సిబ్బంది పాల్గొన్నారు.

## శివభక్తేంద్ర స్వామి పుస్తకావిష్కరణ

ఖాజీపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఖాజీపేటలో వెలసిన శివభక్తేంద్ర స్వామి ఆలయంలో ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన శ్రీ శివ భక్తేంద్ర స్వామి పుస్తక పరిచయ సభను ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు సభ నిర్వాహకులు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోల్లు రెడ్డి శేఖర్ రెడ్డి, మూల శివారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ శివ భక్తేంద్ర స్వామి ఆలయ నిర్మాణములో కీలక పాత్ర పోషించిన గోసుల వెంకటసుబ్బారెడ్డి పుస్తకావిష్కరణ సభకు సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారని, ముఖ్య అతిధిగా మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఆత్మీయ అతిధులుగా తుడుములదిన్నె గ్రామ సర్పంచ్ కొత్తపల్లె కృష్ణారెడ్డి, మధురకవి, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, పుస్తక పరిచయకర్తగా ఆంధ్రప్రదేష్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య విచ్చేయనున్నారని తెలియజేశారు. ఈ పరిశోధనా గ్రంథంలో మల్లికార్జున రెడ్డి శ్రీ శివ భక్తేంద్ర స్వామి వారి జీవిత విశేషాలతో పాటు, ఆయన యోగ సాధన, చూపిన అలౌకిక మహిమలు, చేసిన సామాజిక సేవతో పాటు శివ భక్తేంద్ర స్వామి ఆలయ నిర్మాణ విశేషాలు, ఆలయ ప్రత్యేకతలు తదితర అంశాలను తెలియజేశామన్నారు. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారు, స్వామి వారి భక్తులతో పాటు ప్రజలందరూ కూడ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని అన్నారు.

## ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి



ఖాజీపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మండలంలో వరుస దొంగతనాల నేపధ్యంలో ఖాజీపేట సీఐ మోహన్ ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పోలీసులు గ్రామ గ్రామానికి తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ పలు జాగ్రత్తలు, సూచనలు చేస్తున్నారు. గ్రామాల యందు ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా వేరు ఊరికి వెళ్లవలసి వచ్చినదో వారి వివరాలు స్టేషన్ నందు ఇవ్వాలని అలా ఇచ్చినచో ఆ ఇంటిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. గ్రామాల నందు కొత్తవారు, అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలియజేశారు. ప్రజలను అప్రమత్తం చేసే ఈ కార్యక్రమంలో ఖాజీపేట పోలీసులు పాల్గొన్నారు.

## ముగిసిన బీసీ రుణాల ఇంటర్వ్యూలు

దువ్వూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన బీసీ రాయితీ రుణాల ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిసాయి. 46 యూనిట్లకు గాను 425మంది లబ్దిదారులు ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 284మంది ఇంటర్వ్యూలకు హాజరు అయినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. 141మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు రాలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు, గుడిపాడు, చింతకుంట, కానగూడూరు బ్యాంకు మేనేజర్లు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఒకరు మృతి

దువ్వూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామం వద్ద ఆటో బోల్తా పడగా మునయ్య(37) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మైదుకూరు మండలానికి చెందిన మునయ్య మంగళవారం రాత్రి ఆటోలో వెళుతు అదుపుతప్పి బోల్తా పడిది. దీంతో మునయ్యకు గాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలిచారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉరి వేసుకొని వివాహిత మృతి

దువ్వూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్దజొన్నవరం గ్రామానికి చెందిన ఆవుల సురేఖ(29) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. భార్య భర్తల మధ్య మనస్పర్ధల కారణంగా ఉరి వేసుకున్నట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

## మాచుపల్లెలో మేలుకొలుపు

సిద్దవటం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వుల మేరకు బుధవారం సిద్దవటం మండలం మాచుపల్లె గ్రామంలో మేలుకొలుపు నాటకం నిర్వహించారు. మూఢాకక్షలపై అవగాహన సదస్సు పోలీసు జాగృతి బృందం కడప జిల్లా వారితో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఒంటిమిట్ట సీఐ టి.బాబు, కడప ఫ్యాక్షన్ జోన్ సీఐ పుల్లయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## మార్చి 30లోగా ఎన్సీడీ సర్వేని పూర్తి చేయాలి



సిద్దవటం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:

మార్చి 30 లోగా ఎన్సీడీ సర్వేని పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్యాధికారి డా.రవిబాబు వైద్య సిబ్బందికి ఆదేశించారు. సిద్దవటం మండలంలోని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం జరుగుతున్న ఎన్సీడీ సర్వే (నాన్ కమ్యూనికబుల్ డిసీజ్)ని జిల్లా అదనపు వైద్యాధికారి డా.రవిబాబు పెద్దపల్లి, మహబూబ్‌నగర్ ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య బృందం నిర్వహిస్తున్న సర్వేని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎన్సీడీ సర్వేని మార్చి 30వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. 18 సంవత్సరాలు వయసు పైన ఉన్న వారందరికి బీపీ, షుగర్, నిర్ధారణ పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు, నోరు, రొమ్ము, గర్భసంచికి చేసి అనుమానిత కేసులను రిమ్స్ స్పెషలిస్టు విభాగానికి రెఫరల్ చేయాలని సిబ్బందికి సూచించారు. వివరాలను సంబంధిత యాప్స్‌లో నమోదు చేసి నిర్దేశించిన గమ్యాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మాధవరం-1 పీహెచ్‌సీ వైద్యాధికారి డా.శివకుమార్, సూపర్‌వైజర్ జ్యోతి, రమణయ్య, రాహుల్, ఉమ, భార్గవి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాపు కార్పోరేషన్ ఇంటర్వ్యూలు

బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త

బిసి, కాపు, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి దరఖాస్తుదారులు ఈనెల 20వ తేదీ గురువారం జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో జరిగే ఈ ఇంటర్వ్యూకు దరఖాస్తుదారులు తమ వెంట దరఖాస్తు చేసిన ఫారం, ఆధార్ ,అకౌంటు, క్యాస్ట్, తదితర ధ్రువపత్రాలు తీసుకుని రావాలన్నారు. అలాగే ఈ ఇంటర్వ్యూలు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

# వాటర్‌షెడ్ యాత్రకు రైతుల బ్రహ్మరథం

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లెలో చేపట్టిన వాటర్ షెడ్ యాత్ర రైతులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొని ఓ పండుగ వాతావరణంలా బ్రహ్మరథం పట్టారు. బుధవారం పిఓ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో వాటర్ షెడ్ యాత్రలో భాగంగా గ్రామంలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి నీటిబొట్టును కాపాడుకుందాం, నీటి వృధాను అరికడదాం, భూగర్భ జలాలు పెంచుకుందాం, మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం నినాదాలతో రేణుమాకులపల్లి మారు మ్రోగింది. ఈ సందర్భంగా వాటర్ షెడ్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఓ ఖాజా మొహిద్దిన్ మాట్లాడుతూ తంబళ్లపల్లి మండలంలో చేపట్టిన వాటర్ షెడ్ పనులతో భూగర్భ జలాలు గణనీయంగా పెంపొందినట్లు చెప్పారు. రేణుమాకులపల్లి వాటర్ షెడ్ అభివృద్ధి పనులకు రూ4.67.87 లక్షలు మంజూరు కాగా అందులో 34 లక్షలతో 22 పనులు రాతి కట్టడాలు, చిన్న ఊట కుంటలు, పర్కులేషన్ ట్యాంకులు, కందకాలు నిర్మాణం తో పాటు జిపిఏ లో సిమెంట్ బెంచ్ లు, పశువుల బోను, హెల్త్ క్యాంప్, సోలార్ లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతోపాటు పి ఎస్ ఏ లో టార్పాలిన్ పట్టలు, పవర్ స్ప్రేయర్లు, గడ్డి కత్తిరించే మిషన్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్లు, ఫాస్ట్ స్ప్రేయర్లు, 5, 9, మడకలు, ఆయిల్ ఇంజన్లు,



నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న పిఓ ఖాజా మొహిద్దిన్

మల్చింగ్ షీట్లు, పీవీసీ పైపులు పంపిణీ జరిగిందన్నారు. అనంతరం భూగర్భ జలాలు పెంపొందించడానికి తమ వంతు కృషి చేస్తామని సభకు హాజరైన జనాలతో ప్రమాణం చేయించారు. భూగర్భ జలాల పెంపుకు స్థానిక వాటర్ షెడ్ చైర్మన్, సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, రైతులు, కూలీలు, ప్రజలు అందించిన సహకారం మరువరానిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీవోలు హిమబిందు, మేఘనాధమ్, దీపక్ కుమార్, హై స్కూల్ హెడ్మాస్టర్, రైతులు, ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గౌరవ వేతనాలు మంజూరుపై హర్షం

**మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**



మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మోజన్లలకు గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయటం హర్షనీయమని టిడిపి మైనారిటీ నాయకులు ఎస్ ఏ మస్తాన్, పఠాన్ ఖాదర్‌ఖాన్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. చంద్రన్న ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మైనారిటీలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేలా ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**మైదుకూరు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మైదుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరుగుతున్న జ్ఞాన జ్యోతి 120 రోజులు శిక్షణా శిబిరాన్ని పరిశీలించిన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వీరేంద్ర, అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణలో నేర్చుకున్న విషయాలను పిల్లలకు నేర్పించి అంగన్వాడి సెంటర్ లను బలోపేతం చేసి ప్రాథమిక విద్యకు ముందు బలమైన పునాది కావాలి అన్నారు. మొదటి సారిగా విచ్చేసిన ఏ.ఎం.ఓ వీరేంద్ర, ఏ.ఏ.ఎం.ఓ విజయ భాస్కర్‌లను శాలువా పూలమాలతో పాఠశాల హెడ్మాస్టర్ గోశెట్టి రామ మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ 2 నరహరిశర్మ, డిఆర్‌పిలు సురేష్, మల్లేశ్వరరెడ్డి, సుధా మాధురి, ఎస్.టి.యు నాయకులు సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సురేంద్ర నాయక్ ,ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు



**గాలివీడు, ఫిబ్రవరి 19(ప్రభాతవార్త):**

విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, విశిష్ట అతిథి ఓబుల్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్‌ఆర్‌జీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఇంటర్ ద్వితీయ, డిగ్రీ ఫైనలియర్ విద్యార్థులకు ఇంటర్ మొదటి, డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలలో స్థిరపడాలని తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచిపేరు తేవాలని తెలిపారు. అనంతరం అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆటల పోటీలలో గెలిచినటువంటి విద్యార్థులకు అతిథులు అధ్యాపకుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వర్‌రాజు, వెంకటరమణ, శ్రీనివాసులు, అధ్యాపకులు గంగిరెడ్డి, రవి, ఈశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌నాయుడు, రాజాసుబ్బారెడ్డి, అయ్యప్ప, జనార్ధన్‌రెడ్డి, కిరణకుమారి, పుష్పరాణి, భార్గవి, రేణుక, ఎల్‌వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 217 మంది దరఖాస్తుదారులు హాజరు



**గాలివీడు, ఫిబ్రవరి 19(ప్రభాతవార్త):**

బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు 217 మంది హాజరైనట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బ్యాంకర్ల సమక్షంలో జరిగిన సబ్సిడీ రుణాల ముఖాముఖిలో మొత్తం 513 మంది దరఖాస్తులు చేసుకోగా 217 మంది హాజరయ్యారు. వీరిలో వడపోత కార్యక్రమం అనంతరం అర్హులను గుర్తించి వారి వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన యూనిట్‌లను తనిఖీ అనంతరం రుణాల మంజూరు ప్రక్రియ పూర్తవుతుందన్నారు.

## శివాజి మహారాజ్ జయంతి వేడుకలు

**వాల్మీకిపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు వాల్మీకిపురంలో నిర్వహించారు. పట్టణంలోని అందరు సంఘంగా ఏర్పడి కలసికట్టుగా జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. స్థానిక నలవీర గంగా భవాని మాత ఆశీస్సులు తీసుకున్న అనంతరం బయలుదేరి పురవీధుల్లో శివాజీ మహారాజ్ నినాధాలుచేస్తు, బాణసంచా కాల్చుతూ వూరేగింపు నిర్వహించారు. ముఖ్యంగా శివాజీ మహారాజ్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్ బాల్ రవి, ఎన్టీఆర్ సీన, సాయి భార్గవ్, రామచంద్ర రామకృష్ణ విష్ణు చైతన్య, బొక్కసం ప్రసాద్, వెంకటేష్, రోహిత్, తిరుమలేశు, ఉదయ్ శేఖర్ భరత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## ఇంటర్వ్యూలకు 312 మంది హాజరు

**చిన్నమండెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః**



మండలంలో స్వయం ఉపాది పధకము కింద బి.సి. సంక్షేమ శాఖా క్రింద వివిధ రకముల సబ్సిడీ లోన్ల కొరకు దరఖాస్తు చేసుకొన్న వారికి బుదవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయములోని సభాభవనము నందు సంబందిత బ్యాంక్ అధికారుల వారి ద్వారా ముఖాముఖీ నిర్వహించారు .ఈ ఇంటర్యూలకు 312 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏంపిడిఓ శేఖర్ నాయిక్ మాట్లాడుతూ 41 లోన్లకు 371 మంది ధరకాస్తు చేసుకోగా 312 మంది హాజరయ్యారన్నారు. వారియొక్క ఒరిజనల్ దరఖాస్తు ఫారము, కులము, ఆదాయము, ఆదార్ మరియు బ్యాంక్ పాస్ పుస్తకములను పరిశీలించి ఇంటర్యూలు చేయడం జరిగిందని తెలిపారు. వారిలో అర్హతవున్నవారికి లోన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలకు 408 మంది హాజరు



కార్పొరేషన్ల రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

**పీలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నిర్వహించిన ఇంటర్వ్యూలకు 408 మంది హాజరయ్యారని పీలేరు ఎంపీడీఓ జి. శివశంకర్ తెలిపారు. పీలేరు మండల పరిధిలోని బ్యాంకర్లు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రుణాల మంజూరుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో భాగంగా దరఖాస్తు దారులను పిలిపించి ఇంటర్వ్యూలు చేశారు. పీలేరు మండల పరిధిలో 77 యూనిట్లకుగాను 540 మంది నిరుద్యోగులు ఉపాధి కోసం వివిధ కార్పొరేషన్లకు ఆన్లైన్ లో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 408 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీఓ చెప్పారు. ఈ ఇంటర్వ్యూలలో పీలేరు మండల పరిధిలోని భారతీయ స్టేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌ల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఇంటర్వ్యూలను ఎంపీడీఓ శివశంకర్ తో పాటు, ఈ.ఓ.పి.ఆర్.డి లతీఫ్ ఖాన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, జూనియర్ నాయకురాలు శైలజ, సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ఉద్యోగులు ఇంటింటా ప్రచారం

**పీలేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



బ్యాంక్ ఉద్యోగుల ఇంటింటి ప్రచారం

కెనరా బ్యాంక్ తమ ఖాతాదారులకు అందిస్తున్న వివిధ రకాల సేవలు, పథకాల గురించి ప్రజలకు వివరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలు. కార్యక్రమంలో భాగంగా బుధవారం పీలేరు కెనరా బ్యాంక్ శాఖల మేనేజర్లు, ఉద్యోగులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ కెనరా బ్యాంక్ సేవల గురించి ప్రజలకు క్షుణ్ణంగా వివరించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు ఎన్. హరి ప్రసాద్, పి. అశోక్ కుమార్, ప్రాంతీయ కార్యాలయం నుంచి సందీప్, సర్కిల్ కార్యాలయం నుంచి శివలలిత, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరు మండల సర్వేయర్ గా కీర్తన

**పీలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



జాయినింగ్ రిపోర్టు ఇస్తున్న సర్వేయర్ కీర్తన

పీలేరు మండల సర్వేయర్‌గా కీర్తన బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఆమె స్థానిక తహశీల్దారు భీమేశ్వరరావును కలిసి రిపోర్టు చేశారు. ఇక్కడ సర్వేయర్‌గా పనిచేసిన కిరణ్మయి పీలేరు నియోజకవర్గం పరిధిలోని గుర్రంకొండ మండలానికి బదిలీ అయ్యారు. దీంతో ఆ స్థానంలో కెవిపల్లి పల్లి మండలంలో సర్వేయర్‌గా పనిచేస్తూ బదిలీపై వచ్చిన కీర్తన తహశీల్దారును కలిసి జాయినింగ్ రిపోర్ట్ అందజేసి బాధ్యతలు తీసుకున్నారు.

## జ్ఞాన జ్యోతిపై శిక్షణ కార్యక్రమం

**కలకడ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతిపై శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మునీంద్ర నాయక్ పేర్కొన్నారు. మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై ఆరు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలలో ఉన్న నైపుణ్యాలను పరిశీలించడం వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం వారు పాఠశాలకు వెళ్లేందుకు ఇష్టతరమైన కార్యక్రమాలను ఈ శిక్షణా తరగతులలో నేర్పించడం జరుగుతుందన్నారు. అలాగే శిక్షణ తరగతులలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తమ తమ అంగన్వాడి కేంద్రాల్లో నేర్పించాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి రమాదేవి, ఎంఈఓ రామచంద్రారెడ్డి, సూపర్వైజర్లు శాంతమ్మ, యశోద, డిఆర్పీలు రెడ్డి నాగయ్య, అంజద్ అలీ, శంకర్ ప్రసాద్, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న ఎంఈఓ మునీంద్రనాయక్

## ముగిసిన కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు



**చిట్వేలి, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త:**

స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలకు 266 మంది దరఖాస్తులు చేసుకోగా, 236 మంది హాజరైనట్లు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చిట్వేలి మరియు నగిరిపాడు శాఖల మేనేజర్లు అధికారులతో కలసి అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హత గల వారి జాబితాను త్వరలో ప్రకటిస్తామని ఎంపీడీవో అన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ మోహన్ కృష్ణ, అన్ని గ్రామాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్వేలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**



పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి(ఎఫ్‌ఎండి) ముందస్తు నివారణ టీకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ ఏడి వీరభద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో భాద్య వైద్యులు డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు నెలల పైబడిన ప్రతి పశువుకు ఈ టీకాలను వేయించవచ్చున్నారు. వ్యాధి సోకిన పశువుల్లో తగ్గే పాల దిగుబడిని ముందస్తు టీకాలతో నిరోధించవచ్చని వైద్యులు తెలిపారు. పాత చిట్వేలి, కేఎస్ అగ్రహారం, రాజుకుంట గ్రామాలలో సుమారు 400 పశువులకు ఈ టీకాలను ఇవ్వడం జరిగిందని డాక్టర్ భువనేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పశువైద్య సహాయకులు బాల ఓబయ్య, బాలాజీ, గోవర్ధన్, అరవింద్, నిస్సి మరియు గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం



**చిట్వేలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

ఎఫ్‌ఎల్‌ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 6 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల స్థాయిలో బుధవారం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కోదండ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేర్చుకున్న అంశాలతో ఆటపాటల కృత్యాల ద్వారా 6 సంవత్సరాల లోపు పిల్లల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిడిపిఓ నిర్మలా జ్యోతి మాట్లాడుతూ తల్లి బిడ్డల పూర్తి సంరక్షణ బాధ్యత అంగన్వాడీ సిబ్బందిదేనన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం ఏబీఎన్ ప్రసాద్, డిఆర్పి ఉపాధ్యాయులు శ్రీహరి రావు, ఓబుల్ రెడ్డి, సురేంద్ర మరియు అంగన్వాడి సూపర్వైజర్లు రాజేశ్వరి, వసంత, వసుంధరమ్మ, సురేఖరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలకు 196 మంది హాజరు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సబ్సిడీ లబ్ధిదారులకు జరిగిన ఇంటర్వ్యూలకు 237 మందికిగాను 196 మంది హాజరు కాగా 41 మంది గైర్హాజరైనట్లు ఎంపీడీవో ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, సప్తగిరి బ్యాంక్ మేనేజర్లు, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 4 విభాగాలుగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలకు హాజరైన వందలాదిమంది లబ్దిదారులతో కార్యాలయం కిటకిటలాడింది. ఇంటర్వ్యూలు హాజరైన లబ్ధిదారులకు ఈ నెల 26 నుండి 28 తేదీ లోపు లబ్ధిదారుల ఎంపిక అనంతరం మార్చ్ 3, 5 తేదీలలో కలెక్టర్ 6, 7 తేదీలలో జిల్లా కార్పొరేషన్ పరిశీలన అనంతరం మార్చి 8 నుండి 12వ తేదీ లోపు సబ్సిడీ మంజూరు 13 నుండి 16వ తేదీ లోపు డాక్యుమెంటేషన్ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఇంటర్వ్యూలలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్తా, ఏవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, ఏపీఎం గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సచివాలయ, బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

## 386 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ కు హాజరు



**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 19ప్రభాతవార్త :**

బీసీ కార్పొరేషన్‌లో రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులు 386 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు. బిసి, ఈ బీసీ అభ్యర్థులు 610 మంది రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేశారు. వీరికి బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, ఆయా బ్యాంకుల మేనేజర్లు సర్టిఫికెట్ల పరిశీలన ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని 11 పంచాయతీలకు సంబంధించి అభ్యర్థులు హాజరయ్యారు. పరిశీలించి జాబితాను తదుపరి ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎంపీడీవో రమణారెడ్డి చెప్పారు. గురువారం మండలంలోని గానుగపెంట, ఎస్వి రామాపురం, టేకూరుపేట, తిమ్మారెడ్డి పల్లె, చిన్న యరసాల, కవలకుంట్ల పంచాయతీ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో తెలిపారు.

## నిమ్మనపల్లి తహసీల్దార్‌గా అమర్‌నాథ్

**మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

నిమ్మనపల్లి మండల తహసీల్దార్‌గా కే. అమర్‌నాథ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజంపేట నియోజకవర్గం, నందలూరు తహసీల్దార్‌గా పనిచేస్తూ నిమ్మనపల్లి మండల తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ధనాంజయులు మదనపల్లి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ఖాజాబీ నిమ్మనపల్లి మండలానికి బదిలీ చేశారు. కానీ ఆమె విధుల్లో చేరకపోవడంతో తహసీల్దార్‌గా అమర్‌నాథ్‌ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నియమించారు.

## వెంకటరమణను పరామర్శించిన మంత్రి



**చిన్నమండెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెకు చెందిన వెంకటరమణ అనారోగ్యంతో తిరుపతి పట్టణంలోని గంట న్యూరో హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. వెంకటరమణను బుధవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గంటా న్యూరో హాస్పిటల్‌కి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు వెంకటరమణకు మెరుగైన వైద్యం అందించి కోలుకునే విధంగా చూడాలని వైద్యులకు సూచించారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య



**సుండుపల్లి, పిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మండలంలోని రైతు సోదరులందరూ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పని సరిగా రైతు సేవా కేంద్రములలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా తెలియజేసారు. మండలంలోని సుండుపల్లి 3, ముడుంపాడు రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్న రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతులు అందరూ కూడా వారి పేరు మీద రైతు విశిష్ట రైతు సంఖ్యను నమోదు చేసుకోవాలని తెలియపరచడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు అందించే ఏ పథకం అయినా ఈ రైతు విశిష్ట సంఖ్య ద్వారానే అనుసంధానం చేయడం జరుగుతుందని రైతు సేవా కేంద్రాలలో రైతులు తమ భూమి రికార్డులు, వన్ బి, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ నెంబరు తీసుకొని రావలసి ఉంటుందని ఆన్లైన్లో గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకున్న వారికి త్వరలో గుర్తింపు కార్డులు కూడా జారీ చేయడం జరుగుతుందని కావున రైతు సోదరులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, ఆర్‌ఎస్కే సిబ్బంది, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## 21 న మండల సర్వ సభ్య సమావేశం

**సుండుపల్లి, పిబ్రవరి 19, ప్రభాతవార్త :**

మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 21వ శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ సుధాకర్‌రెడ్డీ తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసి లు, మండల పరిషత్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## ఇంటర్వ్యూలకు157 మంది గైర్హాజర్



**పెద్దమండెం ఫిబ్రవరి 19 తర్వాతవార్త**

మండలంలోని కార్పొరేషన్ రుణాలకు బుధవారం జరిగిన ఇంటర్వ్యూలకు సుమారు 157 మంది గైరాజరైనట్లు అధికారులు వెల్లడించారు సరైన సమయంలో సమాచారమంతకపోవడంతో అభ్యర్థులు వేరాజరైనట్లు సమాచారం మండలంలోని 53 యూనిట్లకు 344 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు సప్తగిరి బ్యాంక్ పెద్దమండెం వెలిగిల్లో కల్చర్ల యూనియన్ బ్యాంక్ మేనేజర్లు హాజరై ఇంటర్వెల్ నిర్వహించారు కేవలం 187 మంది ఇంటర్వ్యూలు కు హాజరయ్యారు ఇంటర్వ్యూలు నిర్వహించి అధికారులు వెళ్లిపోయారు దీంతో సమాచారం తెలియని కొంతమంది ఆలస్యంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు చేసేదిలేక వెనుతిరిగారు. ముందస్తు సమాచారం తెలియకనే గైర్హాజరైనట్లు అభ్యర్థులు వాపోయారు ఇంటర్వ్యూలో సమాచారం 2 రోజుల గడువులో ఉండడంతో తెలియక చాలామంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు సమాచారం.

## గిరిజన స్పోర్ట్ స్కూల్ ఏర్పాటుకు వినతి

**పెద్దమండెం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం తిరుపతి పర్యటనకు వస్తున్న వేల రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏపీఎస్ ఏపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మనోహర్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా తంబాలపల్లి నియోజకవర్గంలో గిరిజన తండాలో అధికంగా ఉన్నాయని ఇక్కడ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు ప్రస్తుతం దరిదాపుల్లో స్పోర్ట్స్ స్కూల్ లేదని గిరిజన యువకులు మహిళలు పడమటి మండలాలలో చాలా గిరిజన తండాలు ఉన్నాయని వారికి స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని అన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ త్వరలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పినట్లు మనోహర్ నాయక్ అన్నారు స్కూల్ ఏర్పాటు చేస్తే గిరిజనలు అంతర్జాతీయ స్పోర్ట్స్ లో ప్రావీణ్యం పొందుతారని అన్నారు స్పోర్ట్స్‌లో గిరిజనులు చాలావరకు వెనుకబడి ఉన్నారని ఈ ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని విన్నవించారు స్కూలు ఏర్పాటుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

## లైఫ్‌స్టైల్‌లో మార్పు..పోషకాహారంతో గుండె జబ్బుల ముప్పు తప్పుతుంది..!

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)**



గుండె జబ్బులు మన కంట్రోల్‌లు ఉండకపోవచ్చు కానీ లైఫ్ స్టైల్‌లో మార్పులు చేసుకుంటూ, పోషకాహారం తీసుకుంటే చాలా వరకు గుండె సమస్యల ముప్పును తగ్గించవచ్చని రాజంపేటకు చెందిన క్లినికల్ కార్డియాలజీ డాక్టర్ ఎన్. భరత్ తేజ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చిన్నవయసువారూ గుండెజబ్బులతో ఉన్నట్టుండి కుప్పకూలటం ఎక్కువైందన్నారు. కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఎటాక్ కారణంగా 30 దాటక ముందే మరణిస్తున్నారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న మరణాల్లో 5వ వంతు మన దేశంలోనే సంభవిస్తున్నాయన్నారు. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగకుండా చూసుకోవాలన్నారు. బిపి, షుగర్ కంట్రోల్ ఉంచుకోవాలన్నారు. ఫైబర్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుందన్నారు. శరీరంలో ముఖ్యమైన భాగం గుండె అని, ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సరైన వ్యాయామం, విశ్రాంతితో పాటు డైట్‌లో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చన్నారు. గుండె వద్ద నొప్పి, మంట వస్తే గ్యాస్ ట్రబుల్ అని అశ్రద్ధ చేయకూడదని, సమీప డాక్టర వద్దకు వెళ్ళి పరీక్షించుకోవాలన్నారు. అలాగే ఎడమ చెయ్యి లాగడం, నడిస్తే ఆ యాసం, కాళ్ళ వాపులు లాంటివి ఉంటే గుండెనొప్పి నిర్ధారణ పరీక్షలు చేయుం చుకోవడం అత్యావసరమన్నారు. పని ఒత్తిడి లేకుండా చూసుకోవాలని డాక్టర్ భరత్‌తేజ్ తెలిపారు.

# మామిడి పూతపై కోడూరు రైతన్న ఆశలు

**రెండు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో మామిడి రైతులు.**



**రైల్వేకోడూరు ఫిబ్రవరి 19 ప్రభాత వార్త**

నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా మామిడి రైతులు పూర్తిస్థాయిలో అప్పులకే అంకితమైనారు. అయితే ఇటీవల మామిడి రైతులకు పూతతో కొంత ఆనందాన్ని ఇస్తున్నదని కోడూరు రైతులు ఆనందంలో ఉన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు మామిడి రైతులు విస్తారంగా మామిడి పూతపై ఆశలు పెట్టుకొని ఉన్నారు. వర్షా బావ పరిస్థితుల ద్వారా మామిడి పంట ఈ దఫా అప్పుల నుండి బయట పడతామని ఆశలు చిగురిస్తున్నాయి. ఎక్కువ శాతం మామిడి రైతులు భారీగా కాపు ను చూసి గంపడాశలతో క్రిమిసంహారక మందులను వేసి పూతను కాపాడుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరంగా చేసు కొంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం పూతను చూసి ఎంతో మంది రైతులు అప్పులు చేసి మరి ఎవరికి వారిగా పంటపై ఆశలు పెట్టుకొని వ్యవసాయాన్ని సాగు చేయగా ఎట్టకేలకు అకాల వర్షం పడడంతో రైతులు పెట్టుకున్న ఆశలు అడియాశలుగా మిగిలాయి. పూతను చూస్తానే రైతులు ఎంతైనా ఖర్చుపెట్టి ఈ దఫా మామిడి పంటను దక్కించుకోవాలని తపన రైల్వేకోడూరు రైతన్నల్లో ఉంది. పాడిపంటలకు ప్రసిద్ధిగాంచిన రైల్వేకోడూరు రైతులు ఈ దఫా మామిడి పూత పై ఎన్నో ఊహ గానాలతో పంటను, కాపును రెండింటిని కాపాడాలని దృఢ నిశ్చయముతో రైతులు అహర్నిషలు మామిడి పంటపై ఆధారపడి మామిడి రైతులు కోటి ఆశలుతో ఉన్నారు. ఏది ఏమైనాప్పటికీ రెండు సంవత్సరాలుగా పడిన అప్పుల భారీ నుండి ఈ దఫా నైనా మామిడి రైతులు రెండు సంవత్సరాల క్రితం చేసుకున్న అప్పులు ఈ దఫా నైనా గట్టెక్కుతామని ఎవరికి వారి మదిలో దృఢంగా ఆశయాన్ని సాధించాలని మామిడి రైతులు కోరికలతో వున్నారు. ఏది ఏమైనాప్పటికీ రైల్వేకోడూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో మామిడి పంటపై వ్యవసాయ రైతులు ఆశలు పెట్టుకున్న సందర్భంలో ప్రకృతి రైతులు వైపు చూస్తుందో లేక ప్రకృతి విలయాన్ని చూపిస్తుందో వేచి చూడాల్సిందే.

## సారా, గంజాయి అమ్మకాలపై నిఘా ఉంచండి

**ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్**

**మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**

సారా, గంజాయి అమ్మకాలపై ప్రత్యేకంగా నిఘ ఉంచాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ తెలిపారు. బుధవారం అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ మధుసూదన్ తో కలిసి చీకలుబైలు చెక్ పోస్ట ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2. ఓ తో సారా, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా సరిహద్దు చెక్ పోస్టులను పట్టిష్టం చేయడం జరుగుతుందన్నారు. బుధవారం చీకటి బైలు చెక్‌పోస్టులను పరిశీలించి, అక్కడ ఎనిచేయుచున్న ఇన్‌స్పెక్టర్లకు, సిబ్బందికి సుంకము చెల్లించని ఇతరా రాష్ట్రముల యొక్క మద్యము మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోకి ప్రవేసించకుండా అన్ని వాహనములను క్షుణ్ణంగా తనిఖి చేయాలని సూచించడం జరిగిందన్నారు. అక్రమ మద్యంపై నిత్యం నిఘా ఉంచాలన్నారు. డిప్యూటీ కమిషనర్ వెంట మదనపల్లి ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ భీమ లింగ, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



## ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ను పొందిన మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయం

**మదనపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.**



మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ రావడం పట్ల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ లు అభినందనలు తెలిపారు. బుధవారం మదనపల్లెకు విచ్చేసిన ఆర్పి సిసోడియా జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ మేఘస్వరూపులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, సాధారణ పరిపాలన, విపత్తు నిర్వహణ తదితర పాలనా విషయాలకు సంబంధించి, ఐఎస్ఓ 9001:2015 ప్రమాణాలను అనుసరిస్తూ, నాణ్యతతో కూడిన సేవలను ప్రజలకు అందించడాన్ని హైదరాబాదుకు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి 17 ఫిబ్రవరి 2025న, ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికెట్ను అందించిందన్నారు. ఆర్ పి సిసోడియాకు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అందుకున్న ప్రతిష్టాత్మక ఐఎస్ఓ 9001:2015 ఫోటో ఫ్రేమును అందించారు.

# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**: పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చిన ఆంజనేయ స్వామి : గ్రామోత్సవం వెంట అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**





**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

పట్టణంలోని రాజుగారివీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం 12వ వారి ్షకోత్సవ వేడుకలు బుధవారం ఆలయ నిర్వాహకులు అనిల్‌కు మార్‌రాజు, అఖిల్, వీరాంజనేయులు మరియు కమిటి సభ్యులు కాలనీవాసుల ఆధ్వర్యంలో వేదపండితులు సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో తెల్లవారుజామునుం చే ఆంజనేయ స్వామికి వివిద రకాల ద్రవ్యాలతో స్వామివారికి కన్నుల పండ గగా పంచామృత అభిషేకం ప్రత్యేక హోమాలను వైభవంగా నిర్వహించారు. స్వామివారికి వివిద రకాల ప్రత్యేక పుష్పాలతో చేపట్టిన అలంకారం పలువురి భక్తులను ఆకట్టుకునేలా నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలను చేపట్టడం జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు వివిద గ్రామాలు, పట్టణ పరిసర ప్రాంతాల నుంచి అనేక మంది దర్శించుకుని స్వామి వారిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి ప్రత్యేక బ్యాండు మేళ తాళాల మధ్య, శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవ విశిష్టత గురించి వేదపండితులు సీతారామశాస్త్రి పలువురు భక్తులకు విరివిగా తెలియజేయడంతో భక్తాదులందరూ కళ్యాణం ప్రా రంభం నుంచి చివరివరకు ఎంతో ఆనందంగా జై శ్రీరాం, జైశ్రీరాం, జైజై శ్రీ రాం అంటూ స్వామివారి నామ స్మరణతో రాజుగారి వీది మార్మోగింది. అనం తరం సాయంత్రం ప్రత్యేక వాహనంలో హనుమంతు వాహనంపై స్వామివారు పలు ప్రధాన రహదారులలో గ్రామోత్సవం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. దారి వెంట భక్తులందరూ బిందెతో మంచినీరు స్వామివారికి వారుపోస్తూ కాయ కర్పూరం సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే వీరాంజనేయ స్వామి గ్రామోత్సవంలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఊరేగింపు వెంట పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు భక్తులకు దారివెంట ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి అలంకారం చేపట్టిన సత్తారు జగదీష్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆనందరాజు, సీనియర్ న్యాయవాది పీవీఎన్.ప్రసాద్, 18వ వార్డు ఇన్‌చార్జి రజనీకాంత్, ఏపీయూజేడబ్ల్యుజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, బీజేపీ నాయకులు బ్రహ్మదేవుని ఎర్రంరెడ్డి, పెద్ది సుధాకర్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, కేవీ.సుబ్బారావు, ఆడిటర్ శివకుమార్, బెస్తవేముల సుబ్బారావు, శిరీష, ధనలక్ష్మి, విజయ్ శ్రీనివాసులరెడ్డి, పూనిపర్తి క్రిష్ణవేణి, సత్యావతితో పాటు పలువురు కాలనీవాసులు, నాయకులు, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న విశ్రాంత ఉపాధ్యాయుడు

**పీలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి రూ.1.40 లక్షలు విలువ చేసే సామాగ్రి అందించి ఓ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. పీలేరు మండలం, రేగళ్ళు గ్రామం, కూరపర్తివారిపల్లికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బద్దల రాజారెడ్డి తన తల్లిదండ్రులైన బద్దల సిద్దమ్మ, నాగిరెడ్డిల జ్ఞాపకార్థం బుధవారం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు రూ.1.40 లక్షలు విలువైన 12 మంచాలు,12 బెడ్లు, 12 దిండ్లు, 12 స్టూళ్లను విరాళంగా అందజేశారు. ఈ ఉదార సేవా కార్యక్రమం ద్వారా ఆయన తన తల్లిదండ్రుల పట్ల తనకున్న ప్రేమను, సమాజం పట్ల తనకున్న బాధ్యతను వితరణ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. సమాజ హితం కోరి తన సంపాదనలో కొంత భాగాన్ని ఈ విధంగా సేవా కార్యక్రమాలకు వినియోగించడం తన దాతృత్వానికి నిదర్శనమని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి కొనియాడారు. రోగులు, వారిని సంరక్షించే వైద్యులు, వైద్య సిబ్బందికి మరింత సౌకర్యం సమకూర్చడం సంతోషించేదగ్గ విషయమని, తన విరాళంతో ప్రజా ఆరోగ్యానికి సేవ చేసిన గొప్ప వ్యక్తి బద్దల రాజారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు వగళ్ళ చంద్రారెడ్డితో పాటు సభ్యులు నరసింహారెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఆర్ఎంఓ డాక్టర్ సరస్వతమ్మ, ఇతర వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రికి మంచాలు, పరుపులు, స్టూళ్ల వితరణ చేస్తున్న దాత రాజారెడ్డి

## గురుకుల పాఠశాలలో సమావేశం



**పీలేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**

పీలేరు తిరుపతి మార్గం నూనె మిత్తుల కర్మాగారంలోని బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు సందర్భంగా ప్రిన్సిపల్ లోకేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె అన్నారు విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో వచ్చి ఓంకారాన్ని తీర్చి దిద్ది అలరించారు

## జాతరకు వచ్చే భక్తులకు పెద్ద పీట వేయాలి



**లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

మార్చి 1,2 జరగనున్న గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని అన్నమయ్య ఆర్డీవో ఏ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని స్థానిక గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి అధికారులు సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై రివ్యూ చేశారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. జాతర జరిగే మూడు రోజుల్లో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికి అక్కడ ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల స్నానపుగదులు ఏర్పాటు చేసేలా అధికారులు చరోవచూపాలన్నారు. భారీ కెడ్లు ,చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. జాతర మూడు రోజులు ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.దాతల సహకారంతో మంచినీళ్ల ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసెలా దాతలను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ రామాంజనేయులు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , ట్రాన్ స్కో డి. ఈ.నాగముని స్వామీ, ట్రాన్ స్కో ఏ. ఈ.హరినాథ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ. ఈ.కిషోర్, కొనంపేట పిహెచ్ సి వైద్యులు సిద్దయ్య, దేవాదాయ ఇన్స్పెక్టర్ శివయ్య, ఈ.వో. పి. ఆర్డి ఉషారాణి,ఎస్. ఐ.రవీంద్ర బాబు, ఎక్సైజ్ సి. ఐ.హిమబిందు, ఆర్టీసీ డి.ఏం, మండల టిడిపి ఇన్చార్జి నాయకులు మధన్ రాయల్ మోహన్, బిజెపి నాయకులు.వెంకట్రామరాజు,ఆలయ పూజారులు, చెల్లు గంగరాజు, చంద్ర,రెడ్డి శేఖర్, ఆలయ సిబ్బంది, మధుసూదన్ రెడ్డి నాగేశ్వరమ్మ మార్కండేయ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీల జోలికి వెళ్లొద్దు

**జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్**



**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**

ఎస్టీల గుడిసెల జోలికి వెళ్ళొద్దని, వారిని ఇబ్బందులు పెట్టొద్దని బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, పోరుమామిళ్ల తహశీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డిని జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఆదేశించారు. కడపజిల్లా పోరుమామిళ్ల లో తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె గత నెలలో జరిగిన రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై వచ్చిన పిర్యాదులను ప్రోగ్రస్‌ను తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా రంగసముద్రం రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 1001 లో 40సంవత్సరాలుగా నివాసంఉంటున్నామని కొందరు రెవెన్యూ,పోలీసు అధికారులను వెంటబెట్టుకుని వచ్చి స్థలం ఖాళీ చేయాలంటూ మాపై దాడులు చేస్తూ ,బెదిరిస్తున్నారని, మాకు రక్షణ కల్పించి ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయాలని ఎరికలు జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. అందుకు జాయింట్ కలెక్టర్ ఎస్టీల జోలికి గాని, గుడిసెలు దగ్గరకు ఏ అధికారివెళ్ళొద్దని, ఇప్పుడున్న గుడిసెలు అలానే ఉంచాలని బద్వేలు ఆర్డీఓను ఆదేశించారు. త్వరలో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం రంగసముద్రం రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 226,227,228,916 లలో 206 ఎకరాలు విస్తీర్ణంలో చెరువు ఉందని, అందులో కొందరు దొంగ పట్టాలు సృష్టించారని, మరికొందరు ఏకంగా ఉపాదిహామీ పథకం ద్వారా మామిడి చెట్లు, కొబ్బరి చెట్లు, మునగ చెట్లు, నాటి బోర్లు, ట్రాన్స్‌పార్మర్ లు బిగించారని, మధ్యలో తారు రోడ్డు వేశారని చెరువును సర్వే చేయించి ట్రెంచింగ్ కట్టించాలని రంగసముద్రం, కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన నీటిసంఘం అధ్యక్షుడు చెరుకూరి వీర చెంద్రాయుడు, తెలుగుదేశం పార్టీనాయకులు సుబ్బారావు, రామిరెడ్డి, చెన్నారెడ్డి, రామయ్య, రాజగోపాల్, బండిఓబులేసులు రాతపూర్వకంగా పిర్యాదు చేశారు. అందుకు ఆమె త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. జాతీయ రహ దారి నిర్మాణంలో ఎవరికైతే నష్ట పరిహారం అందలేదో వారికి త్వరలో అందించేందుకు కృషి చేయాలని ఆర్డీఓను ఆదేశించారు. మళ్ళీ సమస్యలు ఉన్నాయని వస్తే మీపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రమోహన్, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్‌లు విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లయ్య కొండ శివుని సిగలో ఉప్పొంగిన గంగ

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ః**

శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లయ్య కొండ శివాలయం సముద్ర మట్టానికి 3304 అడుగుల ఎత్తులో మహా శివుడు కొలువై ఉన్నాడు. మల్లయ్య కొండ శివుని దర్శనార్థం వేలాదిగా భక్తులు తరలివస్తారు. గతంలో తరచూ తాగునీటి సమస్య ఏర్పడేది. ఈ సమస్యపై గతవారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి శివ మాల ధరించి మల్లయ్య కొండపై వెంటనే తాగునీటికి బోరు వేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం బోరు డ్రిల్లింగ్ కు టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు.ఆ లయ అర్చకుడు ఈశ్వరప్ప మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ దంపతులు చేత పూజలు నిర్వహించి ప్రారంభించారు. డ్రిల్లింగ్ ప్రారంభించి 70 అడుగుల లోనే సుమారు 3 ఇంచీలు పైగా నీరు ఉబికి వచ్చింది. అంత ఎత్తున కొండపై పుష్కలంగా నీరు పడిన వార్త దావానలంగా వ్యాపించడంతో ప్రచార సాధనాలలో మల్లయ్య కొండ మహిమ ప్రజ్వరిల్లింది. ఈ సందర్భంగా మల్లయ్య కొండ పై నీరు పడడం మహా శివుని మహిమేనని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డికి ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. డ్రిల్లింగ్ కార్యక్రమంలో ఈవో ముని రాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట,టిడిపి నాయకులు ఉత్తమ రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, జగదీష్,రామలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి, గంగుల్ రెడ్డి, సోమశేఖర్, సుధాకర్, సహదేవ, శంకర,పంప్ ఆపరేటర్ ఈశ్వర, భక్తులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం

**బ్రహ్మంగారి మఠం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :**



మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూముల పోతున్న రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం ఇవ్వకపోతే ఆందోళన తప్పదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మల్లేపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న చెంచయ్యగారి పల్లి, శ్రీరాంనగర్, లింగాలదిన్నె , ఎదులాయిపల్లి, జోగుపల్లి, తదితర గ్రామాల్లో భూముల పోతున్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూముల్లో రోడ్లు వేయడం చాలా దుర్మార్గకరమైందని ఆయన తెలిపారు. గతంలో గ్రామ సభలు పెట్టినప్పుడు రైతులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన రెవెన్యూ అధికారులు ఈరోజు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూములకు సంబంధించి సాంకేతిక లోపం తో సమస్యలు ఉండడంతో వాటిని పరిష్కరించి రైతుల భూములు పోతున్న రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విస్తరణలో భూములు పోతున్న వారందరికీ రెవిన్యూ అధికారులు నేషనల్ రోడ్డు హైవే అధికారులు చర్చించి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని దశల వారి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. గ్రీన్ చెట్లు, షెడ్లు, బోర్లకు తగిన పరిహారం అందించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు నష్ట పరిహారం ఇవ్వకపోతే హైవే పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా అధ్యక్షులు జి శివకుమార్ ప్రజా సంఘాల నాయకులు గండిసునీల్ కుమార్, అజయ్ కుమార్, రాహుల్, దేవా, శ్రీనివాసులు, గురు బ్రహ్మాచారి, నారాయణ, గుర్రయ్య పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :**



మధ్యరంగ క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా ఎంతో సంబరంగా కొనసాగి బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈనెల 11వ తేదీన ప్రారంభమైన శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం, బ్రహ్మ రథోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకట రమణ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. తొమ్మిది రోజులపాటు పులివెందుల భక్తి సాగ్నర లో ఓలలాడింది. శ్రీ రంగనాథ స్వామి ని ప్రతిరోజు వివిధ వాహనాల్లో అలంకరించి స్థానిక పూలంగళ్ళ సర్కిల్లోని మండపంలో కొలువు తీర్చి భక్తుల సందర్శనార్థం ఉంచారు. శ్రీరంగనాథ స్వామిని దర్శించుకునేందుకు రాయలసీమ వ్యాప్తంగానే కాకుండా కర్ణాటక ,తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు రాత్రి 8 గంటలకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, డ్రామాలు, హరికథ, చెక్కభజనలు ఇతర కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సోమేపల్లి కృష్ణరాజేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం భూపాల్ శర్మ, శశిధర్ శర్మ ,నాగ ఫణీంద్ర శర్మ, రాజసింహ శర్మలు స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిరంతరం నిర్వహించారు.

### హంస వాహనంపై చివరి రోజు శ్రీ రంగనాథుని దర్శనం :

శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన బుధవారం హంస వాహనంపై శ్రీ రంగనాథ స్వామి తన దేవేరులతో కలిసి కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు. హంస వాహనంపై కొలువుతీరిన శ్రీ రంగనాథ స్వామి వారిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు చక్రస్నానాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టణంలోని పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సీఈవో అల్లం రంగనాయకులు, ఆలయ కార్యవర్గ సభ్యులు దశరథ రామయ్య, మాధవాచారి ఆలయ సిబ్బంది పురుషోత్తం, విజయ్, శ్రీరంగ సేవకులు రవి, వాయిద్య బృందాలు పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# గోకుల్ షెడ్ ప్రారంభం

**కలికిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మంజూరై నిర్మాణాలు పూర్తయిన గోకుల్ షెడ్లను బుధవారం ఎంపీడీవో భానుమూర్తిరావు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు మనోహర్, రవీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణకుమారి, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ మహేష్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరి, నాయకులు చల్లయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 19 ప్రభాత వార్త**

రైల్వే కోడూరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా కోడూరు పట్టణమునందు రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా కుల బేధాలు లేకుండా ఎంతో ఆదర్శనీయంగా ఘనంగా భారతదేశ స్వరాజ్య స్థాపకులు మొగల్ సామ్రాజ్యాన్ని కుకటి వేర్లతో పెకలించి భారత మాతకు నెత్తుటి తిలకం దిద్దిన వీరుడు ధర్మ పరిరక్షకుడు శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా సంబరాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని కుంభకోణం సాయి ఆచారి, నగిరిపాటి సంతోష్, అలాగే వివిధ క్షేత్రాలకు సంబంధించి నాగనేని బాలసుబ్రమణ్యం, సాయం శ్రీధర్, కాలప్ప గారి రాము, సుబ్బరాయుడు ఆచారి, దర్శ వెంకట్ రెడ్డి, దశరథ రామయ్య, దాసరి రాజు సతీష్ కుమార్ రాజు, అలాగే పెద్దలు యువత ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అంగన్‌వాడీలకు జ్ఞాన జ్యోతి శిక్షణ

**సిద్దవటం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటం ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్లకు బుధవారం మండల విద్యాశాఖాధికారి-1 పద్మజ, సీడీపీవో శోభారాణి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎఫ్ఎల్ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజుల కోర్సులో భాగంగా మొదటి విడతలో 50 మంది అంగన్‌వాడీ టీచర్లకు చిన్నారులకు విద్యను పెంపొందించే మిషన్ భారత్ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలు వాటి సాధనపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈవో పద్మజ మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి శిక్షణ అంగన్‌వాడీ టీచర్లకు రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యసనం బలోపేతం చేయడం, పిల్లలకు ఆటల పాటలు ద్వారా అభ్యసన చేయడం చిన్నారుల్లో విద్యను పెంపొందించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెడ్మాస్టర్ శ్రీరాములు సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

